Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 318
పేజీలు : 3
ఆదివారం 21.06.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి

# సీఎం రేవంత్ రెడ్డి లేఖ



- పెండింగ్ పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

**టి మీడియా, జూన్ 20, హైదరాబాద్ బ్యూరో :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి మరోసారి లేఖ రాశారు. ఈమేరకు మెట్రో రైలు పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఐఆర్?ఎఫ్?సీ ఫైనాన్సింగ్, మెట్రో ఫేజ్?-2 అంశాలపై చర్చించాలని అందులో కోరారు. ఈనెల 16న ఇదే విషయమై కిషన్? రెడ్డికి లేఖ రాసినట్లు గుర్తు చేసిన రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి సమావేశం ఏర్పాటు చేయాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.

### మెట్రో రైలు రాష్ట్రానికి అత్యంత కీలకం

జూన్? 22,23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని కిషన్? రెడ్డికి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తామిద్దరం కలిసి అశ్వినీ వైష్ణవ్?ను కలిసేలా సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మెట్రో రైలు రాష్ట్రానికి, హైదరాబాద్?కు అత్యంత కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టు అని, పెండింగ్ అంశాలపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవడం అవసరమని లేఖలో పేర్కొన్నారు. రైల్వే మంత్రితో భేటీ సమయంలో చర్చకు అవసరమైన వివరాలు తీసుకొస్తానని తెలిపారు. ఒప్పందాలు, సంబంధిత పత్రాల కాపీలను తీసుకొస్తానన్నారు. సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలపాలని కిషన్? రెడ్డిని రేవంత్ రెడ్డి కోరారు.

### కేంద్రం నిధులు విడుదల చేసేలా చొరవ చూపాలి

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణ, ఐఆర్ఎఫ్సి రుణ నిధుల కోసం కేంద్రం తక్షణమే విడుదల చేసేందుకు చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఇటీవల రాసిన బహిరంగ లేఖలో కోరారు. ఈ విషయంపై చర్చించేందుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని ఆ లేఖలో కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 మూడు కారిడార్లలోని 69 కిలోమీటర్ల మేర ప్రయాణికులకు సేవలను అందిస్తోంది. పెరిగిన జనాభా, పట్టణ విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2 ప్రతిపాదనలను కేంద్రప్రభుత్వానికి సమర్పించింది. ఈ ప్రతిపాదనలలో మొత్తం 7 కారిడార్లతో 122.9 కిలోమీటర్ల రూట్? ఉంది. దీని అంచనా వ్యయం సుమారు రూ.38,595 కోట్లుగా ఉంది. ఫేజ్-1 ను ప్రైవేటుగా నిర్వహించడం, ఫేజ్-2ను వేరొక సంస్థాగత యంత్రాంగం కింద అమలు చేయడంపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ పలు అభ్యంతరాలను లేవనెత్తిన విషయం తెలిసిందే. వాటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాత్మకంగా అంగీకరించింది.

### మొత్తం రూ.15,000 కోట్ల లావాదేవీలు

మొత్తం మెట్రో వ్యవస్థ ఒకే నెట్‌వర్క్‌పై నడిచేవిధంగా చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్?-1ను తన అధీనంలోకి తీసుకుంది. దీనిలో భాగంగా ఈక్విటీ కొనుగోలు కోసం రూ. 1,461.47 కోట్లు, ప్రాజెక్ట్? అప్పుల రీఫైనాన్సింగ్?కు రూ.13,538.53 కోట్లు కలిపి మొత్తం రూ.15 వేలకోట్ల లావాదేవీలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించింది. ఈ కమిటీకి కేంద్రం తరపున ఉత్తర ప్రదేశ్ మెట్రో ఎండీ సుశీల్ కుమార్‌ను నామినేట్ చేశారు. ఈ ప్రాజెక్ట్?ను ఐఆర్?ఎఫ్?సీ క్షుణ్ణంగా పరిశీలించి రుణ మంజూరు కోసం సంతకాలు చేసింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చింది. ఆర్‌బీఐ ద్వారా డైరెక్ట్ డెబిట్‌కు అంగీకరించింది. ఐఆర్ఎఫ్‌సీ రూల్స్? ప్రకారం, మొదటి విడత నిధుల విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 84.32 కోట్ల ముందస్తు ఫీజును చెల్లించింది.

# ‘పిల్లల భవిష్యత్తుతో జూదం ఆడొద్దు’



- నీట్ పరీక్ష కేంద్రం వివాదంపై రాహుల్ ఫైర్

**టి మీడియా, జూన్ 20, ఢిల్లీ బ్యూరో :** నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు నాగ్‌పూర్‌కు చెందిన ఓ విద్యార్థికి పొరపాటున అబుదాబిలోని పరీక్ష కేంద్రం కేటాయించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ సర్కార్?పై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలోని విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం జూదం ఆడటం మానుకోవాలి అంటూ ఆయన మండిపడ్డారు. ఈ ఘటన విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడికి నిదర్శనమని పేర్కొన్న రాహుల్, విద్యా వ్యవస్థ మరింత సున్నితంగా, బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.

‘నాగ్‌పూర్‌కు చెందిన విద్యార్థి నెలరోజులుగా నీట్ రీ-ఎగ్జామ్ కోసం సిద్ధమవుతున్నాడు. పరీక్షకు ఒక్కరోజు ముందు అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అందులో పరీక్ష కేంద్రం అబుదాబి ఉంది. ఆ విద్యార్థికి పాస్‌పోర్ట్ లేదు. కుటుంబానికి విదేశాలకు పంపే ఆర్థిక స్థోమత లేదు. అంత తక్కువ సమయంలో ప్రయాణ ఏర్పాట్లు కూడా అసాధ్యం. దీంతో అతడు రాత్రంతా ఏడుస్తూ గడిపాడు. పరీక్ష రాయనని కూడా చెప్పాడు. ఆ పరిస్థితిలో అభ్యర్థి ఎంత మానసిక ఒత్తిడిని ఎదుర్కొన్నాడో ఊహించగలమా” అని రాహుల్ ప్రశ్నించారు.

### ‘అలాంటి వ్యవస్థకు పరీక్షలు నిర్వహించే హక్కు లేదు’

ఒక విద్యార్థి తన సొంత నగరంలో కూడా పరీక్ష కేంద్రం పొందలేని పరిస్థితి ఎలా వచ్చిందని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అసలు ఇలాంటి పొరపాటు ఎలా జరిగిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ విద్యార్థి కూడా పరీక్ష కేంద్రానికి చేరుకోలేని పరిస్థితిని ఎదుర్కోకూడదని అన్నారు. కానీ వాస్తవానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహనాన్ని ఎన్?టీఏ పరీక్షిస్తోందని ఆయన విమర్శించారు. ఒక విద్యార్థికి స్వస్థలంలో కేంద్రం కేటాయించలేని వ్యవస్థ, విదేశీ కేంద్రాన్ని కేటాయించే స్థాయికి చేరితే అలాంటి వ్యవస్థకు పరీక్షలు నిర్వహించే హక్కు లేదని వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని తాను ఇటీవల రాజస్థాన్‌లోని కోటాలో నిర్వహించిన విద్యార్థుల సమావేశంలో కూడా చెప్పానని గుర్తుచేశారు. ప్రస్తుతం దేశంలో అమలవుతున్నది విద్యా వ్యవస్థ కాదని, ఒక తరం యువత డబ్బు, సమయం, మానసిక ప్రశాంతతను దోచుకునే వ్యవస్థగా మారిందని ఆరోపించారు. నాగ్?పుర్?కు చెందిన అభ్యర్థికి పరీక్ష కేంద్రం అబుదాబిని కేటాయించింది. దీనిపై ఆ అభ్యర్థి ఎన్‌టీఏ హెల్ప్‌లైన్‌కు ఫోన్? చేసి ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన ఎన్?టీఏ సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగినట్లు పేర్కొంది. సదరు అభ్యర్థికి నాగ్‌పూర్‌లోనే ఓ పరీక్షా కేంద్రాన్ని కేటాయించనున్నట్లు తెలిపింది.

### దేశవ్యాప్తంగా పరీక్ష కేంద్రాల్లో మాక్? డ్రీల్

మరోవైపు నీట్ రీ-ఎగ్జామ్ సందర్భంగా శనివారం దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్?ను నిర్వహిస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో సన్నద్ధతను పరిశీలించడంతోపాటు వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం కోసం ఈ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాత్రి 8 గంటల వరకు ఈ మాక్? డ్రిల్?ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు, పారామిలిటరీ దళాలతో సహా 2.5 లక్షలకు పైగా భద్రతా సిబ్బందిని 5,000కు పైగా పరీక్ష కేంద్రాల వద్ద మోహరించారు. ఇదిలా ఉండగా ఎన్?టీ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. నీట్-యూజీ 2026 రీ- ఎగ్జామ్ ఆదివారం దేశవ్యాప్తంగా 551 నగరాల్లో, విదేశాల్లోని 14 నగరాల్లో నిర్వహించనున్నారు. మొత్తం 22.79 లక్షలకుపైగా మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు అంచనా. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పెన్-అండ్-పేపర్ విధానంలో జరగనుంది. అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల మధ్య పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 1.30 గంటల తర్వాత ప్రవేశానికి అనుమతి ఉండదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఈ పరీక్ష సజావుగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు విస్తృతమైన భద్రతతోపాటు పరిపాలనాపరమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# ‘సర్’ ప్రక్రియకు ఇబ్బందులు



- ఓటు ఎక్కడుందో తెలియక ఓటర్ల తికమక

**టి మీడియా, జూన్ 20, అమరావతి బ్యూరో :** కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ‘సర్’ ప్రక్రియ కర్నూలు జిల్లాలో అస్తవ్యస్తంగా సాగుతోంది. మ్యాపింగ్ ప్రక్రియలో లోపాలు ఓటర్లకు అవస్థలు తెచ్చిపెడుతోంది. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను వేర్వేరు పోలింగ్ బూతుల్లోకి మార్చడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ ఓటు ఎక్కడుందో తెలియక ఇంటర్‌నెట్ కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు.

### సహకరించని బీఎల్వోలు

కర్నూలు జిల్లాలో ‘సర్’ ప్రక్రియ ఈ నెల 15 నుంచి ప్రారంభమైంది. అయితే చాలా మంది ఓటు హక్కు సందిగ్ధంలో పడింది. మ్యాపింగ్ ప్రక్రియలో లోపాల వల్ల గందరగోళంగా మారింది. కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు, డోన్, పత్తికొండ, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల ఓటర్లు కర్నూలు, పాణ్యం నియోజకవర్గాల్లోకి వలస వచ్చారు. వలస వచ్చిన ఓటర్ల దగ్గర సరైన వివరాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కల్లూరు, నంద్యాల చెక్ పోస్టు సమీప కాలనీలలో స్థిరపడిన వారంతా 2003లో తమ నియోజకవర్గాలలో ఓటర్లుగా ఉన్నారు. అప్పటి ఓటు వివరాలను తెలుసుకునేందుకు కల్లూరు అర్బన్ ప్రాంత ఓటర్లు సతమతమవుతున్నారు. వారికి కనీసం బీఎల్వోలు సహకరించడం లేదు. కల్లూరు వీకర్ సెక్షన్ కాలనీలో నాలుగైదు రాష్ట్రాలకు చెందిన ఓటర్లు నివాసముంటున్నారు. వారంతా 2002లో తమ ఓటు ఎక్కడుందన్న వివరాలు తెలియక ఇబ్బందులు పడుతున్నారు. బీఎల్వోలు పూర్తిస్థాయిలో ఇంటింటికీ తిరిగి మ్యాపింగ్ చేయకపోవడంతో ఓటర్లకు 2002లో తమ ఓటు ఎక్కడుందన్న వివరాలు తెలియడం లేదు. వారంతా సచివాలయలకు, ఇంటర్నెట్ కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. కొన్నిచోట్ల ఇంటింటికీ తిరగాల్సిన బీఎల్వోలు సచివాలయాల్లో తిష్ట వేస్తున్నారు. తమకు ఓటు హక్కు ఉందో లేదో తెలియక ఓటర్లు ఆందోళన చెందుతున్నారు.

### బీఎల్వోలు సైతం ఓట్లు

### గుర్తించలేక తికమక

పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితి గజిబిజిగా ఉంది. ఆయా వార్డుల్లోని ఓటర్లను గుర్తించలేకపోతున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రంలో ఓటర్లుగా ఉన్నారు. దీంతో తమ ఓటు ఎక్కడుందో తెలుసుకోలేక ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నివాసం ఉన్న ప్రాంతంలోనే ఓటు హక్కు కల్పించాలని కోరుతున్నారు. ఈ సమస్యతో బీఎల్వోలు సైతం ఓట్లు గుర్తించలేక తికమక పడుతున్నారు. నివాస ప్రాంతం ఒకచోట, పోలింగ్ కేంద్రం మరో చోట ఉండటంతో ఇటు బీఎల్వోలు అటు రాజకీయ పార్టీల ఏజెంట్లు ఓటర్లను స్థానికులా, స్థానికేతరులా అని గుర్తించలేని ప రి స్థి తి నెలకొంది.

# రెండున్నరేళ్ల కాలంలో

- 66,038 రైతు కుటుంబాలకు రైతుబీమా
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**టి మీడియా, జూన్ 20, హైదరాబాద్ బ్యూరో :** రైతు మరణించిన సందర్భంలో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం అత్యంత బాధ్యతతో అమలు చేస్తోందన్నారు. ఎల్‌ఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందన్నారు. రైతు బీమా పథకాన్ని నిలిపివేసినట్లు ప్రచారం పూర్తిగా అసత్యమని మంత్రి తుమ్మల అన్నారు. రైతు సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క పథకాన్ని నిలిపివేసిన దాఖలాలు లేవని, పథకాలను నిలిపివేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర గత ప్రభుత్వానిదే అని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే వ్యవసాయ యాంత్రీకరణ, సాయిల్ హెల్త్ టెస్ట్, సబ్సిడీపై విత్తనాలు వంటి పథకాలను నిలిపివేయడమే కాకుండా స్టేట్ వాటాను విడుదల చేయకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలను సైతం రైతులకు దూరం చేసిందని విమర్శించారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎలాంటి బేషజాలకు పోకుండా అమలు చేయడమే కాకుండా.. గత ప్రభుత్వం ఆపేసిన పథకాలను పునరుద్ధరిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 66,038 మంది రైతుల కుటుంబాలు రైతు బీమా పథకం ద్వారా లబ్ధి పొందాయని మంత్రి తెలిపారు. ఆయా కుటుంబాల నామినీల ఖాతాల్లో మొత్తం రూ. 3301.90 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. 2023 డిసెంబర్ నుంచి ఆ ఏడాది ముగిసే వరకు 20,090 కుటుంబాలకు రూ.1,004.50 కోట్లు, 2024 సంవత్సరంలో 25,861 కుటుంబాలకు రూ.1,293.05 కోట్లు బీమా సాయంగా అందించినట్లు వివరించారు. 2025-26 సంవత్సరానికి రాష్ట్రంలో 42.16 లక్షల మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేసుకున్నారని, వీరందరికీ వర్తించేలా ఎల్‌ఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియం రూ.1,359.56 కోట్లను ప్రభుత్వం పూర్తిగా చెల్లించిందన్నారు. దీంతో 20,087 కుటుంబాలకు రూ.1004.35 కోట్లు బీమా సహాయంగా అంది, మరణించిన రైతు కుంటుబాలకు ఆర్థిక చేయూత అందించడం జరిగిందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నాలు మానుకోవాలని మంత్రి హితవు పలికారు. రైతు మరణంతో దుఃఖంలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి వారిని ఆర్థికంగా నిలదొక్క కొనే విధంగా రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.



# పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోదీ

- దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి

2లో..

# మోదీ, ట్రంప్ భేటీపై కాంగ్రెస్ విమర్శలు

- నావికుల మరణాల అంశం ప్రస్తావించలేదని ప్రశ్న

# నాగ్‌పూర్ అభ్యర్థికి అబుదాబిలో పరీక్ష కేంద్రం

- విద్యార్థికి స్వస్థలంలోనే సెంటర్‌ను కేటాయించిన ఎన్‌టీఏ-

**టి మీడియా, జూన్ 20, నాగ్‌పూర్ :** నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు సిద్ధమవుతున్న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన ఓ విద్యార్థికి జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) షాకింగ్ అనుభవాన్ని మిగిల్చింది. పరీక్ష కేంద్రం ఎంపికలో చోటుచేసుకున్న పొరపాటు కారణంగా, నాగ్‌పూర్‌లో పరీక్ష రాయాల్సిన విద్యార్థికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుదాబి కేంద్రాన్ని కేటాయించారు. పరీక్షకు కేవలం ఒక్కరోజు ముందు ఈ విషయం బయటపడటంతో విద్యార్థి కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. దీనిపై స్పందించిన ఎన్?టీఏ సమస్యను పూర్తిగా పరిష్కరించామని స్పష్టం చేసింది.

### నాగ్‌పూర్‌కు బదులుగా అబుదాబి కేంద్రం

సంబంధిత విద్యార్థి మొదట నిర్వహించిన నీట్ పరీక్షకు నాగ్‌పూర్‌లోని సరస్వతి విద్యాలయ కేంద్రంలో పరీక్ష రాశాడు. అయితే ప్రశ్నపత్రం లీకేజీ వివాదం నేపథ్యంలో పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్ణయించడంతో, రీ-ఎగ్జామినేషన్ కోసం కొత్త అడ్మిట్ కార్డు విడుదలైంది. అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసిన విద్యార్థి కుటుంబం అందులో పరీక్ష కేంద్రంగా యూఏఈలోని అబుదాబి ఇండియన్ స్కూల్ పేరు ఉండటం చూసి ఆశ్చర్యానికి గురైంది. దరఖాస్తు సమయంలో మొదటి ప్రాధాన్యంగా నాగ్‌పూర్, తరువాత వార్ధా, భండారా నగరాలను మాత్రమే ఎంపిక చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.




### కుటుంబం ఆందోళన

ఈ విషయంపై విద్యార్థి తండ్రి మహ్మద్ తాలిబ్ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష కోసం తమ కుమారుడిని విదేశాలకు పంపే పరిస్థితి లేదని చెప్పారు. “మా బిడ్డకు పాస్‌పోర్ట్ కూడా లేదు. పరీక్షకు ఒక్కరోజు మాత్రమే ఉండగా విదేశీ ప్రయాణ ఏర్పాట్లు చేయడం అసాధ్యం. మేము ఎప్పుడూ నాగ్‌పూర్‌నే ఎంపిక చేశాం. అబుదాబి కేంద్రం ఎలా కేటాయించారో అర్థం కావడం లేదు” అని ఆయన తెలిపారు.

### ఎన్‌టీఏకు ఫిర్యాదు

ఈ ఘటనపై కుటుంబ సభ్యులు వెంటనే ఎన్‌టీఏ హెల్ప్‌లైన్‌ను సంప్రదించారు. ఫిర్యాదును స్వీకరించిన అధికారులు సాంకేతిక లేదా పరిపాలనా పొరపాటు జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. వివరాలను పరిశీలించిన అనంతరం సవరించిన అడ్మిట్ కార్డును జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

### ఎన్‌టీఏపై విమర్శలు

మాజీ మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ అనీస్ అహ్మద్ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. పరీక్ష నిర్వహణలో ఇది తీవ్రమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. విద్యార్థికి వెంటనే నాగ్‌పూర్ లేదా సమీప నగరంలో పరీక్ష కేంద్రాన్ని కేటాయించి సమస్యను పరిష్కరించాలని ఎన్‌టీఏను కోరారు. ఇటీవల పరీక్షల నిర్వహణపై ఇప్పటికే అనేక విమర్శలు ఎదుర్కొంటున్న ఎన్‌టీఏకు ఈ ఘటన మరోసారి ఇబ్బందికర పరిస్థితిని తీసుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు.

### నాగ్‌పూర్ విద్యార్థికి స్వస్థలంలోనే సెంటర్

అబుదాబి కేంద్రం కేటాయింపుపై ఎన్?టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ స్పందించారు. పరీక్ష కేంద్రం సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. విద్యార్థికి ప్రస్తుతం నాగ్‌పూర్‌లోనే పరీక్ష కేంద్రం కేటాయించామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. దీంతో విద్యార్థి కుటుంబం ఊపిరి పీల్చుకుంది.

### రీ-ఎగ్జామినేషన్‌కు భారీ భద్రతా ఏర్పాట్లు

మరోవైపు, జూన్ 21న నిర్వహించనున్న నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ కోసం ఎన్‌టీఏ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది. ప్రశ్నపత్రాలు, ఇతర గోప్యమైన పరీక్షా సామగ్రిని జీపీఎస్ సదుపాయం కలిగిన వాహనాల్లో పోలీసు భద్రత మధ్య తరలిస్తున్నట్లు తెలిపింది. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ నిఘా, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధృవీకరణ, రియల్‌టైమ్ మానిటరింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. పరీక్ష నిర్వహణ కోసం నగర సమన్వయకర్తలు, పరిశీలకులు, కేంద్రాల సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, జిల్లా యంత్రాంగం అధికారులు, పోలీసు సిబ్బంది కలిపి రెండు లక్షలకు పైగా సిబ్బందిని నియమించినట్లు పేర్కొంది.

### 22.79 లక్షల మంది అభ్యర్థులు

నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ దేశవ్యాప్తంగా 551 నగరాల్లో, విదేశాల్లోని 14 నగరాల్లో నిర్వహించనున్నారు. మొత్తం 22.79 లక్షలకుపైగా మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు అంచనా. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పెన్-అండ్-పేపర్ విధానంలో జరగనుంది. అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల మధ్య పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 1.30 గంటల తర్వాత ప్రవేశానికి అనుమతి ఉండదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది.

## మాస్టర్ డిగ్రీ పూర్తి చేసిన తూడి నవనీత్ రెడ్డి

**టీ మీడియా , జూన్ 20, వనపర్తి బ్యూరో :** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తనయుడు నవనీత్ రెడ్డి యూరప్ లోని అత్యంత ప్రతిష్టాత్మక ఉన్నత విద్యా సంస్థలో ఏకకాలంలో డ్యూయల్ మాస్టర్ డిగ్రి పూర్తి చేశారు. ఈఎస్సిపి బిజినెస్ స్కూల్లో విధ్యనభ్యసించిన ఆయన మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ పట్టాను ఫ్రాన్స్ లో మాస్టర్ ఆఫ్ సైన్ పట్టాను జర్మనీలో పూర్తి చేశారు. రెండు దేశాల్లోని విద్యా ప్రమాణాలను సమర్థవంతంగా అధిగమిస్తూ




ఆయన ఈ ఘనత సాధించారు. ఈనెల 19న ఫ్రాన్స్ లో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో నవనీత్ రెడ్డి తల్లిదండ్రులు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి -శారద దంపతులు, సోదరుడు మనోజ్ రెడ్డి పాల్గొన్నారు. 1819లో స్థాపించబడిన ఈఎస్సిపీ బిజినెస్ స్కూల్ ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమ బిజినెస్ స్కూళ్లలో ఒకటిగా గుర్తింపు ఉంది. ఇట్లాంటి ప్రతిష్టాత్మక సంస్థలో డ్యూయల్ మాస్టర్ డిగ్రి పూర్తి చేయడం ద్వారా నవనీత్ రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో తన విద్యా ప్రతిభను చాటు కున్నారు. ప్రపంచ స్థాయి విద్యా అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఆకాంక్ష కలిగిన విద్యార్థులకు నవనీత్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



## ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**టీ మీడియా, జూన్ 20, రామకృష్ణాపూర్;** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం సమూహిక అక్షరాభ్యాసాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిశెల సంధ్యారాణి-రాజా రమేష్,వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత-శ్రీనివాస్,కమిషనర్ మారుతి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ జక్కుబోయిన మంజుల-కుమార్,అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులతో కలిసి సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం చైర్ పర్సన్ ను శాలువాతో సత్కరించడం జరిగింది.

## రోగరహిత జీవితం ..యోగ వల్లనే సాధ్యం

**టీ మీడియా ,జూన్ 20, ఆత్మకూరు:** వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో శ్ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పాఠశాల విద్యార్థులకు అవగాహన కలిగించడానికి ముందు రోజే యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్వైజర్ ,ప్రిన్సిపల్ , వైస్ ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు యోగా గురించి అవగాహన కలిగిస్తూ యోగాసనాలు, ప్రాణయామ,ధ్యానం,సూర్య నమస్కారంలను కొన్నింటిని యోగా మాస్టర్లతోనూ మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులతోనూ చేయించి వారిని అనుసరిస్తూ విద్యార్థులు కూడా యోగాసనాలు చక్కగా చేశారనీ,ఈ సందర్భంగా యోగా వల్ల కలిగే ప్రయోజనాలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. ఇప్పుడు 2026థీమ్ "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" అనే థీమ్‌ను భారతదేశ ఆయుష్ మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రధాన కార్యక్రమం 2026 జూన్ 21న పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో జరగనుంది అని వారు తెలియజేశారు. యోగాసనాలు,ప్రాణయామధ్యానం,సూర్య నమస్కారం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి అంటే రోజు యోగా చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా అనేక అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఆసనాలు, ప్రాణాయామంతో అలరించిన చిన్నారులు ప్రతీ ఒక్కరూ యోగాను దినచర్యగా మార్చుకోవాలని విద్యార్థులకు తెలియజేస్తూ, అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాఠశాల విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

**టీ మీడియా, జూన్ 20, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా శ్రీ రంగాపూరం మండలం తాటిపాముల గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థులు కు మాజి సర్పంచ్ అనసూయమ్మ 2 వ వర్ధంతి సందర్భముగా గ్రామంలోని వార్డు సభ్యులు గోవింద్ పెద్దలు,విద్యార్థులకు పలకలు, గణితం కంపాసెస్, పెన్నులు, ఎరెజర్లు, స్కేల్ లూ,పెన్సిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రయ్య మాట్లాడూతూ గ్రామపెద్దల



సహకారంతో పాఠశాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పండి వారి భవిష్యత్తును తీర్చిద్దితామన్నారు .మాజీ సర్పంచ్ అనసూయమ్మ వర్ధంతి సందర్భంగా గ్రామ పెద్దలు విద్యార్థులకు పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం కింద వార్డు సభ్యులు గోవింద్, మత్స్య సంఘం అధ్యక్షుడు శంకరయ్య,వెంకన్న,గోపాల్, బోయ శ్రీను, గంధం విష్ణు, చంద్రియాగ్, టీపిఅర్టియు జిల్లా నాయకుడు బి.శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పురస్కారం అందుకున్న డా"సతీష్ యాదవ్

**టీ మీడియా, జూన్ 20, వనపర్తిబ్యూరో** :తమిళనాడు రాష్ట్రం ఊటీలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం లైఫ్ టైమ్ సాధించిన అవార్డ్ ను ఆయన పొందారు. ఉత్తమంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను, ర్యాంకర్లను ప్రోత్సహిస్తున్నందుకు గుర్తింపుగా అబ్దుల్ కలాం లైఫ్ టైమ్ అవార్డ్ ను ఇంటర్ నేషనల్ పీస్ కౌన్సిల్ ఆర్గనేషన్ వారు శనివారం ఊటీ లో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. పలు విభాగాల్లో ఉత్తీర్ణులైన




విద్యార్థులను సన్మానించి వారిని ప్రోత్సహిస్తున్నందుకు అలాగే తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు సహాయం చేయడం గుర్తించిన కొందరి రిఫరెన్స్ తో ఈ అవార్డు అందుకున్న డా" సతీష్ యాదవ్ ఇప్పటికే సమాజ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ కూడా పొందిన సతీష్ యాదవ్ కు ఈ అవార్డు వచ్చినసతీష్ యాదవ్ ప్ర కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ జడ్జ్ డాక్టర్ ప్రభు రంగరాజన్, డాక్టర్ జార్జ్ పీటర్, అధ్యక్షుడు డాక్టర్ కిమ్, సి. ఎన్. ఐ. పి. సి సంస్థ కోఆర్డినేటర్స్, ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ రిజిస్టర్ డా" మల్లారెడ్డి ,ఉబ్బలి విశ్వనాథం పాల్గొనడం జరిగింది.

## తారక్ నాథ్ 22వ వర్ధంతి -ఎస్బిఐ ఉద్యోగుల నివాళి

**టీ మీడియా, జూన్ 20, పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ఓల్డ్ ఏజ్ హోం లో ప్రఖ్యాత కార్మిక సంఘం నాయకులు కామ్రేడ్ వై తారక్ నాథ్ 22వ వర్ధంతి సందర్భంగా ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగులు పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ఆర్యన్ ఓల్డ్ ఏజ్ హోమ్ లో వృద్ధులకు పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేయడం జరిగింది 2004 జూన్ 20న బ్యాంకు ఉద్యోగుల బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా తారకనాథ్ ఆకస్మికంగా మరణించడం జరిగిందని ఆయన మృతికి ఘన నివాళులు అర్పిస్తూ వర్ధంతిని పురస్కరించుకొని బ్యాంకు ఉద్యోగులు ఈ కార్యక్రమానికి



శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు నరసింహులు సత్యనారాయణ నాగరాజు ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు వడ్డే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ, ట్రంప్ భేటీపై కాంగ్రెస్ విమర్శలు

- **నావికుల మరణాల అంశం ప్రస్తావించలేదని ప్రశ్న**



**టి మీడియా, జూన్ 20,ఢిల్లీ బ్యూరో:** జీ7 సదస్సు సందర్భంగా ఫ్రాన్స్‌లో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. అమెరికా సైనిక దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన అంశాన్ని ప్రధాని మోదీ ట్రంప్‌తో జరిగిన సమావేశంలో గట్టిగా ప్రస్తావించలేదని ఆరోపించింది. దేశ ప్రయోజనాల కంటే ప్రచారానికే కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. శనివారం దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం అధిపతి పవన్ ఖేరా మాట్లాడారు. జీ7 సదస్సు సందర్భంగా మోదీ-ట్రంప్ సమావేశం జరిగిన తీరు దేశ గౌరవానికి తగినట్లుగా లేదని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా దాడిలో భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయినా, ఆ అంశంపై ట్రంప్‌ను ప్రధాని నిలదీయలేదని ఆరోపించారు. భారత నావికుల మరణం వంటి కీలక అంశాన్ని పక్కనపెట్టి ఇతర విషయాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఖేరా అన్నారు. ట్రంప్ చేసిన ప్రశంసలతో సంతోషపడటం తప్ప, భారతీయుల ప్రాణనష్టం గురించి స్పష్టంగా మాట్లాడలేదని విమర్శించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం తరఫున వెళ్లిన నాయకత్వం మరింత దృఢంగా వ్యవహరించాల్సిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మాజీ ప్రధాని ఇందిరా గాంధీల వైఖరిని కాంగ్రెస్ గుర్తు చేసింది. 2013లో భారత విదేశాంగ శాఖ అధికారి దేవయాని ఖోబ్రగాడే అరెస్టు, అవమానకర వ్యవహారంపై మన్మోహన్ సింగ్ ప్రభుత్వం అమెరికాకు గట్టి సందేశం ఇచ్చిందని పవన్ ఖేరా అన్నారు. అలాగే దేశ ప్రయోజనాల విషయంలో ఇందిరా గాంధీ ఎప్పుడూ రాజీపడలేదని గుర్తు చేశారు. 1986లో అమెరికాకు చెందిన 'వాయిస్ ఆఫ్ అమెరికా' సంస్థ శ్రీలంకలో, భారత తీరానికి సమీపంగా ట్రాన్స్‌మిటర్ ఏర్పాటు చేయాలని భావించినప్పుడు రాజీవ్ గాంధీ ప్రభుత్వం అనుమతించలేదని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చాయని పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు సంబంధించిన అంశాలనూ పవన్ ఖేరా ప్రస్తావించారు. యూపీఏ హయాంలో పాకిస్థాన్‌ను ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ గ్రే లిస్ట్‌లోకి తీసుకురావడంలో భారత్ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. అయితే ప్రస్తుతం ఆపరేషన్ సిందూర్ తర్వాత కూడా పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్‌ను ట్రంప్ విందుకు ఆహ్వానించడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. మోదీ-ట్రంప్ సమావేశం తర్వాత అమెరికా తీసుకున్న కొన్ని నిర్ణయాలను కూడా కాంగ్రెస్ ప్రస్తావించింది. అమెరికా ఇండో-పసిఫిక్ కమాండ్ పేరును మళ్లీ పసిఫిక్ కమాండ్‌గా మార్చడం, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను పాకిస్థాన్‌లో భాగంగా చూపిస్తూ మ్యాప్ విడుదల చేయడం, భారతీయులపై ప్రభావం చూపే జుదీ-2, జుదీ-5 వీసాల ప్రక్రియలను నిలిపివేయడం వంటి పరిణామాలను ఖేరా గుర్తు చేశారు. మోదీ ట్రంప్‌తో సమావేశమైనప్పుడు ఈ అంశాలను కూడా లేవనెత్తాల్సిందని కాంగ్రెస్ అభిప్రాయపడింది. అమెరికాతో జరుగుతున్న వాణిజ్య ఒప్పందం, ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ చేసిన కాల్పుల విరమణ వ్యాఖ్యలు, భారతీయ నావికుల మరణాల అంశం వంటి వాటిపై స్పష్టమైన చర్చ జరగాల్సిందని పేర్కొంది. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఉదాహరణను కూడా పవన్ ఖేరా ప్రస్తావించారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఆమె వెంటనే స్పందించి తన వైఖరిని స్పష్టం చేశారని, అంతర్జాతీయ వేదికలపై నాయకత్వం ఎలా ఉండాలో అది చూపిస్తుందని అన్నారు. మరోవైపు కాంగ్రెస్ ఆరోపణలకు భిన్నంగా, జీ7 సదస్సు సందర్భంగా మోదీ తన మీడియా ప్రకటనల్లో సముద్ర మార్గాల భద్రత, నావికుల రక్షణ అంశాలను ప్రస్తావించారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భారతీయ నావికులు సముద్ర వాణిజ్య రంగంలో పనిచేస్తున్నారని, వారి భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రాకపోకలు కొనసాగాలని భారత్ ఎప్పటి నుంచో కోరుతోందని చెప్పారు. జీ7 సదస్సు పక్కనే జరిగిన మోదీ-ట్రంప్ సమావేశంలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం, రక్షణ రంగ సహకారం, భద్రతా సంబంధాలు, పశ్చిమ ఆసియా పరిస్థితులు వంటి అంశాలపై చర్చ జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. సమావేశం అనంతరం ట్రంప్ కూడా దీనిని అద్భుతమైన సమావేశంగా అభివర్ణిస్తూ ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. అయితే అమెరికా దాడిలో భారతీయ నావికులు మరణించిన ఘటన నేపథ్యంలో, ఆ అంశాన్ని ప్రధాని మరింత స్పష్టంగా ప్రస్తావించాల్సిందని కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది. దేశ ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం మరింత దృఢంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తోంది.

## పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోదీ

**-దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి**



టి మీడియా, జూన్ 20,ఢిల్లీ బ్యూరో : రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం-కిసాన్ నిధులను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో జరిగిన బంగాల్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో 23వ విడత కింద మొత్తం రూ.18,880 కోట్లలను విడుదల చేశారు. దీంతో దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరింది. ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ అయ్యాయి. పీఎం- కిసాన్ నిధులతో పాటు రూ.590 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మాట్లాడారు.

**గత ప్రభుత్వం సరిహద్దు కంచె ప్రక్రియను అడ్డుకుంది!**

మరోవైపు, భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో సరిహద్దు కంచె నిర్మాణం గురించి మోదీ ప్రస్తావించారు. గత ప్రభుత్వం ఈ ప్రక్రియను అడ్డుకుందని ఆరోపించారు. అయితే, బంగాల్?లో నూతనంగా కొలువుదీరిన ప్రభుత్వం ఆ ప్రక్రియ తిరిగి ప్రారంభించిందని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో అవినీతి, ప్రజల నిధులను దోచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు మోదీ పేర్కొన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్, ఆ తర్వాత వామపక్షాలు, ఆపై టీఎంసీ అధికారంలో ఉన్నప్పటికీ, బంగాల్‌ను అభివృద్ధి చేయలేదని మోదీ విమర్శించారు. బదులుగా, వారు దానిని అక్రమ చొరబాటుదారులకు కేంద్రంగా మార్చేశారని ఆరోపించారు. భారతదేశ అభివృద్ధికి దిక్సూచిగా నిలవగలిగే సామర్థ్యం ఉన్న బంగాల్, ముందుకు సాగడానికి బదులుగా వెనుకబడిపోయిందన్నారు.

**శ్యామా ప్రసాద్ ముఖర్జీ పాత్ర కీలకం**

ఇదిలా ఉండగా, శ్యామా ప్రసాద్ ముఖర్జీకి మోదీ నివాళులర్పించారు. దేశ విభజన సమయంలో బంగాల్‌లోని కొంత భాగం భారతదేశంలోనే ఉండేలా చూడటంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. "బంగాల్‌ను పాకిస్థాన్‌లో భాగం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు, కాంగ్రెస్ ఆ కుట్రపూరిత శక్తుల ముందు తలొగ్గింది. ఆ సమయంలోనే డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దీనికి వ్యతిరేకంగా గళమెత్తారు. 1947 ఏప్రిల్‌లో ఆయన ఒక చారిత్రాత్మక తీర్మానాన్ని ఆమోదింపజేశారు. బంగాల్ మొత్తం పాకిస్థాన్‌లో భాగం కాదని ప్రకటించారు. ఫలితంగా, బంగాల్‌ను విభజించాలని భావించిన వారికి అది సాధ్యం కాదని అర్థమైంది. తద్వారా బంగాల్ దేశంలోనే నిలిచిపోయింది. స్వాతంత్ర్యం తర్వాత రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి కూడా, దానిని కాపాడిన అదే స్ఫూర్తి అవసరమైంది" అని మోదీ పేర్కొన్నారు.క, బంగాల్ దినోత్సవానికి ఉన్న ప్రాధాన్యాన్ని కూడా మోదీ ప్రస్తావించారు. బంగాల్? రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన పరిస్థితుల గురించి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వలస పాలన కాలంలో బంగాల్ అపారమైన బాధలను అనుభవించిందని, ఆ ప్రాంతం ఎన్నో త్యాగాలు చేసిందని, తీవ్రమైన కష్టాలను భరించిందని తెలిపారు. అంతకుముందు, రైల్వేలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, పశుసంవర్ధక రంగాల్లో దేశవ్యాప్తంగా వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పనులను మోదీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. బంగాల్ అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని మోదీ అన్నారు.

## ప్రాజెక్టుల భూ సేకరణ వేగవంతం చేయాలి

**- మంత్రి జూపల్లి కృష్ణారావు**

**టి మీడియా, జూన్ 20,నాగర్ కర్నూల్:** కృష్ణ నది పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం కాలువల నిర్మాణ పనులపై శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక ఆదేశాలు జారీ చేశారు. పాలమూరు ప్రాజెక్టు పనులు ముందుకు సాగేందుకు అవసరమైన భూసేకరణ పనులు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. కల్వకుర్తి 29వ ప్యాకేజీ డైవర్షన్‌లో వెల్దండ మండలం జంగారెడ్డిపల్లి వద్ద రైతుల పంట పొలాల్లోని నీరు కాలువల్లోకి చేరుతున్న అంశాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమస్యను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కాలువల నీటి




ప్రవాహం డైవర్షన్ సిస్టం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో కాలువలపై బ్రిడ్జిల నిర్మాణం అవసరమని సమీప పంట పొలాలు సాగు చేసుకునేందుకు రైతులు సుదూర ప్రాంతాల గుండా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం గుడిపల్లి గ్రామ సమీపంలోని కాలువలకు లైనింగ్ పనులు చేపట్టకపోవడంతో గ్రామంలోని నీటి కుంటలుగా మారుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వాటికి వెంటనే లైనింగ్ పనులు చేపట్టాలని కోరారు. చట్టాలను ఉల్లంఘించి కాలువలను ఆక్రమించిన వారిపై, వారు ఏ పార్టీకి చెందిన వారైనా సరే, ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్యాకేజీ-28 పరిధిలో 78 వేల ఎకరాల ఆయకట్టులో నాగర్‌కర్నూల్ జిల్లాకు సంబంధించిన 68 వేల ఎకరాల పనులు పూర్తయ్యాయని, బుద్దారం ప్రాంతానికి చెందిన మరో 10 వేల ఎకరాల పనులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు వివరించారు. గుడిపల్లి గ్రామంలో కాలువలకు లైనింగ్ లేకపోవడంతో ఇండ్లు ఊరిస్తున్నాయని, ఈ సమస్య ఇపీసీ పరిధిలో ఉందని తెలిపారు. ప్యాకేజీలు 28, 29, 30 పరిధిలోని కాలువలకు లైనింగ్ పనులు చేపడతామని ఇరిగేషన్ శాఖ అధికారులు హామీ ఇచ్చారు. మొత్తం ఆయకట్టుకు సాగునీరు అందేలా నీటి సరఫరా, సమస్యలు, కారణాలపై ఏఈలు సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. సమావేశంలో ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్లు హేమంత్ కేశవ్ పాటిల్, ఆదర్శ్ సురభి, రిజ్వాన్ భాషా షేక్, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో పాటు నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాన్ని పరామర్శించనున్న కేటీఆర్

**టి మీడియా, జూన్ 20 ,హైదరాబాద్:** ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు శనివారం పర్యటించారు. సిరికొండ మండలం, పొన్న గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో జొన్న పంట అమ్ముకోలేక మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న రైతు పాండురంగ్ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులులకు మనోధైర్యాన్ని చెప్పారు. అనంతరం రైతు పాండురంగ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. రైతు కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చి, ఆర్థిక సాయం అందజేశారు. అంతకుముందు



నేరడిగొండ చేరుకున్న కేటీఆర్ కు నేరడిగొండ టూల్ ప్లాజా వద్ద బోథ్ నియోజకవర్గం ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్వాగతం ఘనంగా పలికారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, జోగు రామన్న, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, పాడి కౌశిక్ రెడ్డి, జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భూక్యా జాన్సన్ నాయక్ ఉన్నారు.

## పేదలకు భూమి పంపిణీ చేయాలి.

- **సిఐటియు ఆధ్వర్యంలో, ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా**

**టి మీడియా, జూన్ 20,రైల్వే కోడూరు:** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు వివి కండ్రికలో భూకబ్జాలు విపరీతంగా జరుగుతున్నాయని, రెవెన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, సిఐటియు ఆధ్వర్యంలో, సోమవారం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద, ధర్నా




నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు, సిహెచ్ చంద్రశేఖర్, ఆర్ వెంకటేష్, మాట్లాడుతూ వివి కండ్రికలో, 130 సర్వే నెంబర్లు, 1400 ఎకరాలు ఉందని, అందులో అనేక వందలు ఎకరాలు ఇతర ప్రాంతాల వారు అక్రమంగా బోగస్ పట్టాలతో సాగు చేస్తున్నారని ఆరోపించారు. అందులో 300 ఎకరాలు మైనింగ్ పేరుతో, గత 50 సంవత్సరాలు క్రితం అక్రమ మైనింగ్ లీజులు ఇచ్చారన్నారు, గత 20 సంవత్సరాల క్రితం ఆలీజులు గడువు ముగిసిందని, అందులో అనేకమంది, అగ్రవర్ణ భూస్వాములు, రాత్రికి రాత్రి, జెసిపి మిషన్లు పెట్టి, పెద్ద పెద్ద చెట్లు తొలగించి, మామిడి చెట్లు పూడ్చి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులు, గిరిజనలు, సెంటు భూమి లేకుండా, వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారని, వారికి ఆ భూమిలో పట్టాలిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే, సిఐటియు, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, పేదలకు భూ పంపిణీ చేపడతామని హెచ్చరించారు. గత ప్రభుత్వంలోనూ, ఈ ప్రభుత్వంలోనూ, పేదలకు ఒక సెంటు భూమి ఇవ్వలేదని ఆరోపించారు. తక్షణం భూ అక్రమాలు అరికట్టాలని, పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు కోడూరు మండలం కన్వీనర్ పి.జాన్ ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ బొజ్జ శివయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు, ఓబిలి పెంచలయ్య, స్థానిక నాయకులు, పంత గిరి వెంకటరమణ, శివకృష్ణ. దమ్ము చంద్ర, రాజమ్మ, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ మండపం కూలి ఐదుగురు మృతి

**-18 మందికి గాయాలు**

**టి మీడియా, జూన్ 20 , పర్భని :** మహారాష్ట్రలో దారుణం జరిగింది. ఒక దేవాలయ మండపం పిల్లర్, పైకప్పు కూలిన ఘటనలో ఐదుగురు మరణించగా, 18 మంది గాయపడ్డారు. మరికొందరు శిథిలాల కింద



చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన మహారాష్ట్ర, పర్భని జిల్లా కేంద్రంలో శనివారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ప్రాథమిక సమాచారం ప్రకారం.. పర్భని జిల్లా, మన్వట్ తాలూకాలోని యశ్వాడి దేవస్థాన సంస్థాన్‌కు చెందిన ఆలయానికి శనివారం ఉదయం నుంచి భారీగా భక్తులు వచ్చారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయి రద్దీగా ఉంది. ఆలయ పరిధిలోని ఒక మండపం వద్ద ఒక పిల్లర్ నిర్మాణం జరుగుతోంది. ఈ పిల్లర్ పరిధిలో కూడా భక్తులు ఉన్నారు. అయితే, శనివారం మధ్యాహ్నం ఈ పిల్లర్ ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ మండపం పైభాగం కూడా కూలి అక్కడి భక్తులపై పడింది. ఈ ఘటనలో ఐదుగురు మరణించారు. 18 మంది గాయపడ్డారు. వీరిలో ఐదుగురి పరిస్తితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. శిథిలాల కింద గాలింపు, తొలగింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇంకా ఎవరైనా భక్తులు శిథిలాల కింద ఉన్నారేమోనని అధికారులు గాలిస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఘటన స్తలంలో అధికారులు అంబులెన్సులు సిద్ధం చేశారు. అధికారయంత్రాంగం సహాయక చర్యల్ని పర్యవేక్షిస్తోంది.

## ఆలయ ప్రాంగణంలో గంజాయి మొక్కలు.

**టి మీడియా, జూన్ 20 , తిరువనంతపురం:** ఆలయ ప్రాంగణంలో గంజాయి మొక్కలు చూసి సిబ్బంది షాకయ్యారు. ఎక్సైజ్ శాఖ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు. గంజాయి మొక్కలను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. దీనిపై



దర్యాప్తు చేపట్టారు. కేరళలోని కొట్టాయం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా 'ఆపరేషన్ థండర్'ను ఎక్సైజ్ శాఖ చేపట్టింది. ఇందులో భాగంగా అధికారులు పలు చోట్ల తనిఖీలు నిర్వహిస్తున్నారు. కాగా, వకతనం వద్ద ఉన్న మణికండపురం శ్రీ కృష్ణ స్వామి ఆలయ ప్రాంగణంలోని నడక దారి వద్ద రెండు గంజాయి మొక్కలను ఆలయ సిబ్బంది గుర్తించారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, యాంటీ-నార్కోటిక్ స్పెషల్ స్క్వాడ్ ఇన్‌స్పెక్టర్ దర్శక్ ఆర్ నేతృత్వంలోని బృందం ఆలయానికి చేరుకున్నది. ఆ గంజాయి మొక్కలను పెకలించి స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు మే నెలలో జరిగిన ఆలయ ఉత్సవాల సమయంలో ఎవరో ఒక వ్యక్తి ఆలయ ప్రాంగణంలో గంజాయి సేవించి అవశేషాలను అక్కడ పడేసి ఉండవచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. ఆ అవశేషాల నుంచి గంజాయి మొక్కలు మొలకెత్తినట్లు భావిస్తున్నారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెల్లడించారు.

